క్లుప్తంగా

వైభవంగా పల్లాలమ్మ జాతర


అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

కాళ్ల: మండలంలోని పెదఅమిరంలో ఉన్న పల్లాలమ్మ జాతర ఘనంగా నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా బుధవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలో అమ్మవారిని గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ డొక్కు సోమేశ్వరరావు ఉత్సవ కమిటీ చైర్మన్ ఇర్రింకి సత్యనారాయణ, కట్టా వెంకన్న, వేగేశ్న కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పరిహారం ఇవ్వాలి

సాక్షి, భీమవరం: జిల్లాలో అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరాకు రూ. 25 వేలు పరిహారం చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం భీమవరం యుటీఎఫ్ కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు జుత్తిగ నర్సింహామూర్తి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు వి కృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. సమావేశంలో చిర్ల పుల్లారెడ్డి, గుత్తుల శ్రీనివాస్, కిలారి తవిటి నాయుడు, యాతం రాంబాబు, తాళ్లూరి హరి హర లక్ష్మణ్ పాల్గొన్నారు.

17న అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

ఆకివీడు: స్థానిక సంతనగర్ ఏరియాలో జై బీమ్ యూత్, స్థానిక పెద్దలు ఏర్పాటు చేసిన భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్, విగ్రహాన్ని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి మేరుగ నాగార్జున ఈ నెల 17న ఆవిష్కరిస్తారని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ మేరకు బుధవారం నిర్వహించిన సమావేశంలో వైఎస్సార్ సీపీ నాయకుడు అంబటి రమేష్ మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీల నాయకులను సమీకరించుకుని విగ్రహం ఏర్పాటు చేసుకున్న యూత్ వారిని అభినందించారు. కార్యక్రమంలో గుండుగొల్లు ధనరాజ్, పెద్దిరాజు, కటికితల రాజారావు, మేరుగు దేనమనస్సు, మద్దా జ్ఞానరాజు, మోటుపల్లి రాజు, కోయ్యే శ్రీను, చవల సుబ్రహ్మణ్యం, కిరణ్, పండు, శ్రీను పాల్గొన్నారు.

ఇద్దరికి జైలు శిక్ష

సాక్షి, భీమవరం: గతేడాది సెప్టెంబర్‌లో మోటార్ సైకిల్ అపహరించిన కేసులో ఆకివీడుకు చెందిన కె.ఏసు అనే వ్యక్తికి 9 నెలల జైలు శిక్ష విధిస్తూ భీమవరం 2వ ఏజేఎఫ్‌సీఎం న్యాయమూర్తి డి.ధనరాజు తీర్పు చెప్పారని టూటౌన్ పోలీసులు తెలిపారు. ఎస్సై అప్పారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. మరో కేసులో ఒక మహిళ నుంచి 2 కాసుల బంగారాన్ని అపహరించిన నేపథ్యంలో నర్సింహపురానికి చెందిన ఎం.వెంకన్న అనే వ్యక్తికి 6 నెలలు జైలు శిక్ష విధిస్తూ భీమవరం 2వ ఏజేఎఫ్‌సీఎం న్యాయమూర్తి డి.ధనరాజు తీర్పు చెప్పారని టూటౌన్ పోలీసులు తెలిపారు. ఈ కేసు కూడా ఎస్సై పి.అప్పారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు.

ప్రధాన డ్రెయిన్లను శుభ్రం చేయాలి


వార్డులో సమస్యలపై చర్చిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ

నరసాపురం: పట్టణంలోని అన్ని ప్రధాన డ్రెయిన్స్‌ను ఈ వేసవిలో శుభ్రం చేయాలని చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ సూచించారు. పట్టణంలోని 23వ వార్డులో బుధవారం ఆమె పర్యటించారు. వార్డుల్లో డ్రెయిన్స్, పారిశుద్ధ్య పనులు పరిశీలించారు. వీధి లైట్లు ఎలా వెలుగుతున్నాయి, మంచినీటి సరఫరాలో ఏమైనా లోపాలు ఉన్నాయా? అన్న అంశాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ డ్రెయిన్స్‌ను శుభ్రం చేసి బయలకు తీసిన వ్యర్థాన్ని వెంటనే అక్కడ నుంచి తొలగించాలని చెప్పారు. లేదంటే పారిశుద్ధ్య ఇబ్బందులు ఏర్పడతాయని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, స్థానిక వార్డు కౌన్సిలర్ కావలి రామసీత, కావలి నాని పాల్గొన్నారు.

కోట సత్తెమ్మ ఆలయం వద్ద అన్నసమారాధన

యలమంచిలి: ఇలపకుర్రు పంచాయతీ కుమ్మరపాలెంలో వెలసిన కోట సత్తెమ్మ అమ్మవారి ఆలయం వద్ద బుధవారం రాత్రి అఖండ అన్నసమారాధన ఏర్పాటు చేశారు. 21వ వార్షికోత్సవాల్లో భాగంగా జరిగిన ఈ అన్న సమారాధనలో సుమారు 1500 మంది భక్తులు ప్రసాదం స్వీకరించారు. ఈ నెల 1న ప్రారంభమైన ఉత్సవాలు పది రోజుల పాటు ఘనంగా జరిగాయి. ఉత్సవాలలో భాగంగా అమ్మవారికి నిత్య కుంకుమ పూజలు, జాతర, ప్రత్యేక పూల రథంపై గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి కానుకలు, చలివిడి, పానకాల కావిడిలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

ఉత్సాహంగా గడపగడపకు మన ప్రభుత్వం

ఉండి: సమస్యలు లేని ఆంధ్రావనిని తయారు చేయాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. బుధవారం ఉండి మండలం ఆరేడు గ్రామంలో వైఎస్సార్ సీపీ గ్రామపార్టీ అధ్యక్షుడు ఆలమూరి కృష్ణ,సర్పంచ్ కట్రెడ్డి బ్రహ్మానందం, పార్టీ సీనియర్ నాయకుడు గెద్దం భాగ్యరాజు ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్ళి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. గ్రామంలోని ఎస్సీ ఏరియాలో యుద్ధ ప్రాతిపదికన డ్రెయిన్ నిర్మాణం చేయాలని పీవీఎల్ అధికారులను ఆదేశాలు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటికే ఎక్కడా అవినీతికి తావులేని పరిపాలనను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేస్తున్నారని అన్నారు. సంక్షేమ పథకాలు సిఫారసులు అవసరం లేకుండా అర్హతే కొలమానంగా నేరుగా బ్యాంకు ఖాతాలోకి లబ్ధిదారులకు సొమ్ము వేస్తున్నారన్నారు. గతంలో చంద్రబాబు చేసిన పరిపాలన గుర్తు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ఏదైనా పథకం ఇవ్వాలన్నా..మంజూరు చేయాలన్నా..వారు పచ్చచొక్కా వేసుకుని ఉండాలన్నారు. లేదా టీడీపీ చోటా, మోటా నాయకులకు లంచాలు ఇవ్వాల్సి వచ్చేదని మండిపడ్డారు. చివరకు వృద్ధులకు, వితంతువులకు, దివ్యాంగులకు పింఛన్ ఇవ్వాలన్నా టీడీపీ నాయకులకు నెల పింఛన్ సమర్పించుకోవాల్సి వచ్చేదని ఆరోపించారు. కానీ ప్రస్తుతం అర్హతే ప్రామాణికంగా కులమతాలకు, రాజకీయాలకు తావు లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు దేవుడుగా మారాడని అన్నారు. మాకేంటి మా జగనన్న ఉన్నాడని ప్రజలంతా ధైర్యంగా బ్రతుకుతున్నారని అన్నారు. ఏ ఇంటికి వెళ్ళి అడిగినా ఈ నాలుగేళ్ళల్లో సంక్షేమ పథకాల ద్వారా జగనన్న మాకు సుమారుగా రూ.3 నుండి రూ.6 లక్షలు ఇచ్చాడని ప్రజలంతా కేరింతలు కొడుతున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు, జెడ్పీటీసీ సభ్యురాలు రణస్తుల కనకదుర్గ మహంకాళి, రాష్ట్ర డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయారాజు, చింతలపాటి వెంకట్రాజు, చింతలపాటి రఘుపతిరాజు, గంధ్రాజు రాజేష్ వర్మ, రుద్రరాజు సుబ్బరాజు, అల్లూరి రాంబాబు, పెన్మత్స సుబ్బరాజు, కొరకూటి వెంకటస్వామి, ఓగిరాల రత్నరాజు, ఈదా విద్యాసాగర్, పిల్లా సురేష్, బూరగ రమేష్ తదితరులు పాల్గొన్నారు.


ఆరేడులో లబ్ధిదారులకు బ్రోచర్‌లు అందిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు

వీరవాసరం: రైతులు వద్ద నుంచి ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేసే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని ఆర్డీఓ దాసిరాజు తెలిపారు. వీరవాసరం తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బంది, వ్యవసాయ శాఖ అధికారులతో బుధవారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు చేస్తామని స్పష్టం చేశారు. రైతులు ఎవ్వరూ అధైర్య పడవద్దని సూచించారు. రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో ముందుకు సాగుతూ రైతు సమస్యల పట్ల తక్షణ స్పందించాలని సూచించారు. రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు అడిగిన వెంటనే గోనె సంచులను ఏర్పాటు చేయాలని వివరించారు.సమావేశంలో తహసీల్దార్ ఎం.సుందర్ రాజు, మండల వ్యవసాయ అధికారి ఎస్.గీతాదేవి పాల్గొన్నారు

ముమ్మరంగా ధాన్యం కొనుగోళ్లు

భీమవరం అర్బన్: దాళ్వా మాసూళ్లలో ఒబ్బిడైన ధాన్యాన్ని దళారులను, మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని ఆర్‌బీకే సెంటర్లలో ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ద్వారా విక్రయించుకోవాలని మండల వ్యవసాయాధికారి నిమ్మల శ్రీనివాస్ సూచించారు. భీమవరంలోని వ్యవసాయ కార్యాలయంలో బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. మండలంలో 8 వేల 300 ఎకరాలలో దాళ్వా సాగు చేపట్టగా ఇప్పటివరకు సుమారు 5 వేల ఎకరాలలో ధాన్యం మాసూళ్లు జరిగాయన్నారు. 4వేల 500 ఎకరాలకు సంబంధించి ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. మిగిలిన రైతులు త్వరగా మాసూళ్లు చేసి ఒబ్బిడైన ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలు ద్వారా విక్రయించుకోవాలన్నారు.

నేడు బైక్ ర్యాలీ

తాడేపల్లిగూడెం (టీఓసీ): స్థానిక కోర్టు ఆవరణలో ఈ నెల 13న శనివారం నిర్వహించే లోక్ అదాలత్ విజయవంతం చేయాలని కోరుతూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం బైక్ ర్యాలీ చేయనున్నట్టు అధ్యక్షుడు కె.అప్పిరెడ్డి, జనరల్ సెక్రటరీ డి.సునీల్ కుమార్ తెలిపారు. గురువారం ఉదయం 10 గంటలకు కోర్టు ఆవరణ నుంచి ఓవర్ బ్రిడ్జి వరకు నిర్వహించే ర్యాలీ నిర్వహిస్తామన్నారు.

కోరుకొల్లులో చోరీ

పాలకోడేరు: ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో దొంగలు ఇంట్లోకి ప్రవేశించి బంగారం నగదు అపహరించకపోయారని గణేష్ మోహన్ సింగ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాళం శ్రీనివాసరావు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. కోరుకొల్లు గ్రామానికి చెందిన గణేష్ మోహన్ సింగ్ దంపతులిద్దరూ బుధవారం ఇంటికి తాళం వేసి భీమవరం వెళ్లారు. సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చేసరికి తాళం బద్దలు కొట్టి తలుపులు తీసినట్లు గమనించారు. ఇంట్లోకి వెళ్లి చూసేసరికి బీరువాలోని మూడు పేటలు బంగారం గొలుసు (సవరలు), చెవి దిద్దులు, రెండు బంగారు బిల్లలు, (రూపులు) గుర్తుతెలియని దండగలు దోచుకుపోయారు. మరొక అర ఓపెన్ కాకపోవడంతో అందులోను వస్తువులు అలానే ఉన్నాయి. కొంత నగదు మాత్రం అపహరించుకుపోయారు. దీంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు.

ప్రతిభ చూపిన విద్యార్థులకు అభినందన

ఉండి: రాష్ట్ర ప్రభుత్వం విద్యపై చేపట్టిన చర్యలే ఎంతో మంది విద్యార్థులు భవిష్యత్‌ను ఉత్తమంగా తీర్చిదిద్దుతున్నాయని ఉండి మండలం ఎన్నార్పీ అగ్రహారం ఎస్సీ కాలనీకి చెందిన ముగ్గురు బాలికలు పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ చాటారు.వారిలో కందికట్ల మేఘన 583 మార్కులతో మండల ప్రథమస్థానం సాధించగా కొక్కిరిగడ్డ స్రవంతి 523 మార్కులతో ఉండి జెడ్పీ హైస్కూల్ ప్రథమస్థానం, కుసుమే ఆగ్నేస్ 536 మార్కులతో ఎన్నార్పీ అగ్రహారం జెడ్పీ హైస్కూల్స్ ప్రథమ స్థానంలో నిలిచారు.ఈ సందర్భంగా బుధవారం రాత్రి గ్రామానికి చెందిన ట్రినిటీ లూథరన్ చర్చ్ ప్రతినిధులు పురుష సమాజ ఆధ్వర్యంలో బాలికలను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా పేరిష్ పాస్టర్ రెవరెండ్ వీ నెహ్రూ,రెవరెండ్ ఎం అబ్రహాం,సీఆర్‌పీ కరుణాకర్ మాట్లాడుతూ అందివచ్చిన ప్రతీ అవకాశాన్ని వినియోగించుకున్నప్పుడే జీవితంలో అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ముఖ్యంగా చదవుకోవడం అనేది గొప్ప వరం అని అన్నారు. చదువుకోవడం ఆడుతూ పాడుతూ కాకుండా పట్టుదలతో చదివితో జీవితంలో ఉన్నతస్థానానికి చేరుకోవచ్చునని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న సదుపాయాలను వినియోగించుకుని గొప్పగా చదువుకోవాలన్నారు. అంతేకాకుండా ఎంత చదువుకున్నా రాష్ట్ర ప్రభుత్వ సహకారం తోడుగా ఉంటుందని సూచించారు. విదేశాల్లో చదువుకునేందుకు కూడా రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా సహకరిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగానే ప్రభుత్వ పాఠశాల్లో అద్భుతమైన ఫలితాలు వస్తున్నాయన్నారు. కార్యక్రమంలో ఆలమూరి శ్యాంబాబు, గుమ్మడి అమృతరావు, చుక్కా శేఖర్, ముత్యం సువర్ణరాజు, కార్యదర్శి ముత్యం అనిల్, రంపా వెంకటేష్, పారుపూని ప్రశాంత్‌కుమార్, కొక్కిరిగడ్డ రవికుమార్, కందికట్ల ఆనందరావు, చిగురుపాటి కర్నేల్ తదితరులు పాల్గొన్నారు.


ఎన్నార్పీ అగ్రహారంలో పదవ తరగతిలో ప్రతిభ చాటిన విద్యార్థులను సత్కరిస్తున్న చర్చ్ ప్రతినిధులు

వేసవి విజ్ఞాన శిబిరాలను వినియోగించుకోవాలి


భీమవరంలో డ్రాయింగ్‌లో శిక్షణ పొందిన విద్యార్థులు


యండగండిలో విద్యార్థులతో మాట్లాడుతున్న శేఖర్‌బాబు

సాక్షి, భీమవరం: పట్టణంలోని వైఎస్సార్ ప్రతమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా బుధవారం పుస్తక పఠనం, డ్రాయింగ్ వంటి వాటిపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ సెక్రటరీ ఎస్ శేఖర్‌బాబు మాట్లాడుతూ వేసవి కాలంలో విద్యార్థులు పుస్తక పఠనం ద్వారా గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లావ్యాప్తంగా 74 శాఖా గ్రంథాలయాల్లో వేసవి విజ్ఞాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. డీఎన్నార్ కళాశాల ఎన్‌సీసీ ఆఫీసర్ ఎ.వీరయ్య మాట్లాడుతూ జాతీయ సమైక్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చదువువరుల సంఘం అధ్యక్షుడు అరసవల్లి సుబ్రహ్మణ్యం, చెరుకువాడ రంగసాయి,గ్రంథాలయాధికారి ఎస్.వెంకటేశ్వరరావు, కలిగొట్ల గోపాలశర్మ, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

యండగండిలో..

ఉండి: గ్రంథాలయాల వద్ద నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపులను విద్యార్థులంతా వినియోగించుకోవాలని గ్రంథాలయ సంస్థ ఉమ్మడిజిల్లా కార్యదర్శి ఎం.శేఖర్‌బాబు అన్నారు.బుధవారం యండగండిలో నిర్వహించిన వేసవి శిక్షణా శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా శిక్షణ జరుగుతున్న తీరును ఆయన పరిశీలించారు. ఉచితంగా గ్రంథాలయాల ద్వారా విద్యార్థుల ప్రతిభకు పదును పెడుతున్నామని అన్నారు. అందుకే తల్లిదండ్రులు తప్పకుండా విద్యార్థులు పంపి వారిని మరింత ప్రతిభ ఉన్న వారిగా తీర్చిదిద్దాలన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఎస్‌సీహెచ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రాయకుదురులో ఆయుర్వేద వైద్య సేవలు

వీరవాసరం: ఆయుర్వేద వైద్యాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలని రాయకుదురు సర్పంచ్ గడ్డం భారతి తెలిపారు. ప్రభుత్వ ఆయుర్వేద వైద్య శాఖ ఆధ్వర్యంలో రాయకుదురు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం ఉచిత ఆయుర్వేద వైద్య చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల బాగును చూస్తూ, ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తుందన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం నిత్యం కృషి చేస్తుందని వివరించారు. సుమారు 300 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యాధికారి టి.రామచందర్, ఎన్‌వీఎస్ మూర్తి, గ్రామ కార్యదర్శి విజయ్ తదితరులు పాల్గొన్నారు.


రాయకుదురులో ఆయుర్వేద వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

భీమవరం అర్బన్: వేమగిరి విద్యుత్ సబ్ స్టేషన్‌లో కొత్త పనులు నిమిత్తం గురువారం వేమగిరి–ఉండి 220 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌ల ఫీడర్లలో విద్యుత్ సరఫరాను నిలుపుదల చేస్తున్నామని దీంతో పలు మండలాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పీర్ అహ్మదర్‌ఖాన్ బుధవారం విలేకరులకు తెలిపారు. భీమవరం, ఆకివీడు, ఉండి 132కేవీ సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరా రొటేషన్ బేసిస్లో లోడ్ రిలీఫ్ ఉంటుందని దీంతో భీమవరం పట్టణం, భీమవరం, వీరవాసరం, ఆకివీడు, ఉండి, కాళ్ల, పాలకోడేరు మండలాల్లో ఉదయం 8 నుంచి సాయంకాలం 6 వరకూ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని పీర్ అహ్మద్‌ఖాన్ కోరారు.

మౌలిక వసతులకు అధిక ప్రాధాన్యత


కమ్యూనిటీహాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం: నియోజకవర్గంలో అన్ని ప్రాంతాల్లో మౌలిక వసతులకు అధిక ప్రాధాన్య ఇచ్చి పని చేస్తున్నామని ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. పట్టణంలోని 22వ వార్డులో రూ.14 లక్షలతో నిర్మించనున్న కమ్యూనిటీహాల్ నిర్మాణానికి బుధవారం ముదునూరి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నిర్వహించిన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతీ సచివాలయ పరిధిలోని ప్రాంతాలకు రూ.20 లక్షలు కేటాయించి అభివృద్ధి పనులు మొదలు పెట్టామన్నారు. నియోజకవర్గం మొత్తంగా రూ 13.80 కోట్లుతో ఈ పనులు జరుగుతున్నాయని చెప్పారు. గడపగడపకూ తిరిగినప్పుడు ప్రజల కోరిక మేరకు 21 గ్రామాల్లో కమ్యూనిటీ భవనాలు మంజూరు చేసి కడుతున్నామని వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు బర్రి శంకరం, పప్పుల రామారావు, వంగలపూడి జక్కరయ్య, గోరు సత్తిబాబు, తాడి భరత్, భారతి విజయరాజు, భూసరపు జయ, కావలి నాని, నిప్పులేటి సత్యనారాయణ, కొప్పినీడి శివాజీ పాల్గొన్నారు.

టీడీపీ నేత పట్టాభిపై ఫిర్యాదు


కాళ్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు సోమేశ్వరరావు

కాళ్ల: మంత్రి కారుమూరి నాగేశ్వరరావుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన టీడీపీ నేత పట్టాభిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కాళ్ల జెడ్పీటీసీ సభ్యుడు పచ్చిగోళ్ల సోమేశ్వరరావు బుధవారం కాళ్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 6న ఒక టీవీ డిబేట్లో మంత్రి కారుమూరి నాగేశ్వరావును దూషిస్తూ చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఆయన మండిపడ్డారు. ప్రభుత్వంపై రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని తీవ్రంగా ఖండించారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన పట్టాభిపై, టీవీ రిపోర్టర్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. రూరల్ సీఐ గీతరామకృష్ణ, ఎస్సై మూర్తికి ఈ మేరకు ఫిర్యాదు కాపీని అందించారు.

అమ్మవార్లను దర్శించుకున్న క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్

ఉండి: రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు(వాసు) బుధవారం ఉండిలో పోలేరమ్మ, మహంకాళమ్మ, వెంకమ్మ,పోతురాజు దేవతలను దర్శించుకున్నారు. జాతర మహోత్సవాల ముగింపులో భాగంగా ఆయన అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని అహర్నిశలు ప్రయాసపడుతున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని పూజలు చేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆలయం వద్ద వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, జెడ్పీటీసీ రణస్తుల కనకదుర్గమహంకాళి, ఆలయ చైర్మన్ చిక్కాల జగదీష్, వైఎస్సార్‌సీపీ నాయకులు యేడిద వెంకటేశ్వరరావు,కమతం బెనర్జీ,అంగర రాంబాబు, రాయి సతీష్ తదితరులు పాల్గొన్నారు.


ఉండిలో అమ్మవార్లను దర్శించుకుంటున్న క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు

పంట కోత ప్రయోగం

పాలకొల్లు అర్బన్: మండలంలోని గోరింటాడలో పంట కోత ప్రయోగాన్ని అధికారులు బుధవారం నిర్వహించారు. మండెల కనకదుర్గాప్రసాద్ రైతుకి చెందిన 0.50సెంట్లు వ్యవసాయ భూమిలో ఈ పంట కోత ప్రయోగం నిర్వహించారు. ఐదు మీటర్లు పొడవు, 5 మీటర్లు వెడల్పులో పంట కోసి తూకం వేయగా 19.100 గ్రాముల ధాన్యం దిగుబడి వచ్చింది. అంటే ఎకరానికి 40 బస్తాలు దిగుబడి వచ్చినట్లు అధికారులు నిర్ణయించారు. పాలకొల్లు మండలంలో 64 పంట కోత ప్రయోగాలు నిర్వహించాల్సి ఉండగా ఇప్పటివరకు 34 పంట కోత ప్రయోగాలు నిర్వహించమని ఏఎస్‌ఓ సుధాకర్ చెప్పారు. వ్యవసాయాధికారి షేక్ అబ్దుల్ రహీం, వీఆర్వో చవ్వాకుల ఆదినారాయణ, అగ్రికల్చర్ అసిస్టెంట్ సూర్య, వీఆర్‌ఏ మాధురి పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది సకాలంలో స్పందించాలి

పాలకొల్లు అర్బన్: ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో వైద్య సిబ్బంది సకాలంలో స్పందించాలని జిల్లా వైద్యాధికారి డా. మహేశ్వరరావు కోరారు. పాలకొల్లు మండలం లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని పరిశీలించి గర్భిణులకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదకర లక్షణాలు ఉన్న గర్భిణులను సర్వే ద్వారా గుర్తించి వారికి ప్రత్యేక వైద్య సేవలు అందించాలని సూచించారు. అనంతరం వెంకటాపురంలో నిర్వహిస్తున్న ఫ్యామిలీ ఫిజిషియన్ ప్రత్యేక వైద్య శిబిరాన్ని సందర్శించారు. ప్రజలకు ఆరోగ్య సేవలను అందించడంలో వైద్య బృందం అప్రమత్తంగా ఉండాలన్నారు. దీర్ఘకాలిక రోగుల ఇళ్లకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి అవసరమైన మెరుగైన వైద్యం కోసం సిఫార్సు చేయాలని కోరారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు డా. అద్దాల ప్రతాప్‌కుమార్, డా.సవ్యజీవన్, డా.భవానీ ప్రసాద్, ఆరోగ్య విస్తరణాధికారులు గుడాల హరిబాబు, కె ప్రభాకరరావు, పీహెచ్ఎన్ పి.ఎలిజబెత్ పాల్గొన్నారు.


లంకలకోడేరు పీహెచ్‌సీలో రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి డా.మహేశ్వరరావు

చలివేంద్రం ప్రారంభం

పాలకొల్లు అర్బన్: మండు వేసవిలో ప్రయాణికుల దాహార్తి తీర్చడం కోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని నరసాపురం ఆర్టీసీ డిపో మేనేజర్ సత్తి సుబ్బన్నరెడ్డి అన్నారు. పాలకొల్లు బస్టాండ్ ఆవరణలో తూర్పు కాపు విద్యా విజ్ఞాన అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో డా. జె.స్వరూప్, డా.జి.రవి, డా.ఆర్.కల్యాణ్‌రామ్, డా. సీహెచ్ రామచంద్రరావు పాల్గొన్నారు.

చురుగ్గా ఉపాధి పనులు

మొగల్తూరు: మండలంలోని పలు గ్రామాల్లో ఉపాధి పనులు చురుగ్గా సాగుతున్నాయి. బుధవారం మొగల్తూరులోని నక్కావారిపాలెం, ఇంజేటివారిపాలెం, పాలకమ్మచెరువు, కాళీపట్నం తూర్పు, పడమర గ్రామాల్లో పంటబోదె తవ్వకం పనులు చేపట్టారు. ప్రధాన కాలువలు వదిలేలోపు అన్ని గ్రామాల్లోని పంట బోదెల్లో పూడికపోయిన మట్టిని తవ్వి ప్రతి శివారు ప్రాంతానికి సాగు నీరందించేలా తవ్వకాలు చేపట్టామని ఏపీఓ వై.శ్రీనివాస్ తెలిపారు.

యాప్‌ను రద్దు చేయాలి

నరసాపురం రూరల్: ఉపాధి హామీ పథకంలో కూలీలలకు నష్టం కలిగించే యాప్‌ను రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కవురు పెద్దిరాజు డిమాండ్ చేశారు. బుధవారం వేములదీవి పడమర, దర్బరేవు గ్రామాల్లో ఉపాధికూలీల పని ప్రదేశాల్లో ఆ సంఘ నాయకులు పర్యటించి కూలీల ఇబ్బందును గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సంఘ మండల కార్యదర్శి గుబ్బల నాగేశ్వరరావు, మత్స్యకార్మిక సంఘం నాయకులు జెల్లి రామ్మోహనరావు తదవతరులు పాల్గొన్నారు.

నేడు గ్రామ దేవతల తీర్థ మహోత్సవం

పెనుగొండ: పెనుగొండ గ్రామ దేవతలు కోట్లమ్మ, మారేమ్మలకు గురువారం తీర్థ మహత్సోవం అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. గ్రామ దేవతల జాతర మహోత్సవాలు సందర్భంగా మంగళవారం గ్రామ దేవతలకు నైవేథ్యాలు సమర్పించారు. గురువారం నాడు మారేమ్మ గూడెంలోని కోట్లమ్మ, మారేమ్మ ఆలయాల వద్ద తీర్థ మహోత్సవం నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. ఉదయం నుంచి గ్రామ దేవతల దర్శనం అనంతరం, తీర్థం నిర్వహించనున్నారు.